thanks to sree veluri for posting some gems on the occasion of valentine's day. ofcourse, throwing caution to the winds, and ignoring warnings such as

కన్నుదోయి నల్లకల్వలుగా కనిపించు ప్రాయము నీది
సన్నజాజి పువ్వు నవ్వులని అనిపించు భావన నీది
చీర చెరగు గుసగుసమన్నా - చేరి అందియల
సడి విన్నా- చిక్కులు సుమా

తెరచి వుంచేవు సుమా నీ హృదయము
బిరబిర ఏ సుందరియో చొరబడితే ప్రమాదమూ

(Krishna Sastry in ???)
here is a piece of my own.

భావన

అదిగో, గాంచిరే ఆ నగుమోము
తొలి చూపులోనే, మదినంతా ఆక్రమించి
విశ్వమంతా ప్రేమమయం జేసిన ఆ సుందర మూర్తిని.

తళతళ మెరిసే చిరునగవులతో
కళకళలాడే ఆ నయనద్వయం
ఏ తిమిర హృదయాంతరాలలో వెన్నెల జల్లులు కురిపించదు?
కన్నుల పండువగా అమరిన ఆ పంటివరుస చాలదా,
ఈ జగమంతా పారవశ్యంతో నిలిచి పోవడానికి.
అంతటి సౌందర్య రాశికి, అపరంజి బొమ్మకు
అమర్చిన ఆ జూకాల ఆనంద తాండవం చూశారా!
ఆ ముఖారవిందానికి అమరే అదృష్టం లేకపోయినా
పాదసేవలోనే గంతులేసే ఆ మువ్వల పట్టాల కలకల రావం విన్నారా!

ఈ క్షణమే గడవకుంటే, ఈ దృశ్యం మారకుంటే!
మనమంతా జేసిన పూర్వ పుణ్యం ఈనాటికి అనంతమైతే...!